## రాహుల్ గాంధీ నాయకత్వంతో దేశానికి కొత్త దిశ

### కొత్తగూడలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**తొలి సమయం కొత్తగూడ 19 జూన్ 2026**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వజ్జ సారయ్య మాట్లాడుతూ, దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాన్య ప్రజల హక్కుల సాధన కోసం ఆయన చేస్తున్న కృషి యువతకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లా నారాయణరెడ్డి, విజయ్ రూప్‌సింగ్, వెల్దండి వేణు, బోడ ఈర్య, ప్రశాంత్, యువజన నాయకులు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ.. సమాచార శాఖను గుప్పిట్లో పెట్టుకోవడం విచారకరం

**- ప్రభుత్వ పాలసీని తుంగలో తొక్కి వ్యక్తులకు అనుకూలంగా అక్రిడేషన్ విధానం కొనసాగడం దురదృష్టం**

**- పదవులు ప్రయోజనాలు రాజకీయ ప్రాపకాలు ఇవే జర్నలిస్టు వ్యవస్థలో కొనసాగుతున్నాయి**

**డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్**

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూన్ 19**

విభిన్న జర్నలిస్టు సంఘాల్లో పనిచేసి వాటి విధివిధానాలకు విసిగి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి సీనియర్ జర్నలిస్టు నాయకులు డబ్ల్యూ జేఐ లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామని, డబ్ల్యూ జేఐ మీకు వెన్నంటి ఉంటుందని డబ్ల్యూ జేఐ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ రావు బరోసా ఇచ్చారు. హనుమకొండ హంటర్ రోడ్ వేద బంకెట్ హాల్ లో జరిగిన్ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి, రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రహ్మణ్యం రావు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో రావికంటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమము, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 32 సంవత్సరాలు ఒకే పత్రికలో డెస్క్ జర్నలిస్టుగాపనిచేశానని అన్నారు. డబ్ల్యూ జే ఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్ మాట్లాడుతూ.. మీడియా అకాడమీ, సమాచార శాఖ కు వేరువేరు విధి విధానాలు ఉంటాయి కానీ రాష్ట్రంలో మీడియా అకాడమీ సమాచారశాఖను గుప్పిట్లో పెట్టుకొని కీలుబొమ్మగా మార్చుకోవడం దురదృష్టకరం అన్నారు ప్రభుత్వ పాలసీలకు అనుకూలంగా నడవవలసిన అక్రిడేషన్ విధానం వ్యక్తులకు అనుకూలంగా మారడం కూడా శోచనీయమన్నారు 259 జి ఓ పాటించలేదన్నరు కోర్టులో సవాలు చేసి పిటీషన్ వేసానని నిప్పులు చెరిగారుచెప్పేది మొత్తం శ్రీరంగనీతులు చేసేది అక్రమాలు అన్నారు. పదవులు ,ప్రయోజనాలు, రాజకీయ ప్రాపకాలు ఇవే రాష్ట్ర జర్నలిస్టు వ్యవస్థలో జరిగేవన్నీ ఇవేనని ఇద్దేవ చేశారు కరీంనగర్ ప్రెస్ క్లబ్ లెక్కలు తీశామని, త్వరలో వరంగల్ ప్రెస్ క్లబ్ వ్యవహారాలన్నీ లెక్క తీస్తామని హెచ్చరిక చేశారు హెచ్చరిక చేశారు.. డబ్ల్యూ జే ఐ నీ బలోపితం చేయండి మీవెంట మేము ఉంటామని భరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేముల అయోధ్య రాములు సీనియర్ జర్నలిస్ట్ విద్యాసాగర్. సిరికొండ భాస్కర్, నంబూద్రి పాల్ తదితరులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి యూనియన్ బాధ్యులు సుమారు వందమంది జర్నలిస్టులు పాల్గొన్నారు..